


నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-పెరవలి

పెరవలి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తీపర్రు ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం పెరవలి, అజ్జరం, కాకరపర్రు, వెంకటరాయపురం, తీపర్రు తదితర గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖ ఇఇ బి.వీరభద్రరావు, ఎఇ డేవిడ్ నిశ్చల్ తెలిపారు. వ్యవసాయ విద్యుత్ సమయం ఉదయం 4 గంటల నుంచి 9 గంటలకు, మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు మార్చినట్టు తెలిపారు. నల్లాకులవారిపాలెం, అన్నవరప్పాడు, పిట్టల వేమవరం, ఖండవల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. కానూరు, కానూరు అగ్రహారం, నడిపల్లి, ఉసులుమర్రులో విద్యుత్ సరఫరా నిలివేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

మూతబడుతున్న మీ సేవ

- సచివాలయ వ్యవస్థతో ఉపాధి నిల్
- నూతన ప్రభుత్వంపై ఆపరేటర్ల ఆశలు



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనేక రకాల సేవలు అందించిన 'మీసేవ' నిర్వాహకుల పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పనులను సులభతరంగా అందేలా వీటిని ఏర్పాటు చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో మీ సేవ సర్వీసులను మొదలు పెట్టారు. మొదట్లో 6 సేవలు అందేవి. ఆ తర్వాత చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ సేవలను మరింత బలోపేతం చేస్తూ 330 సర్వీసులకు పెంచారు. 2017-18లో రూ.5 ఉండే కమిషన్‌ను రూ.10కి పెంచారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీసేవల నిర్వాహకులకు కష్టాలు మరింత పెరిగాయి. ప్రస్తుతం వీరంతా కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా పని చేస్తున్నా వీరికి సరైన గుర్తింపు లభించలేదు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వమైనా తమను ఆదుకుంటుందని ఆపరేటర్లు ఎదురుచూస్తున్నారు.

వీధిన పడిన కుటుంబాలు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా రూరల్, అర్బన్లలో 151 ఏపి ఆన్‌లైన్ సెంటర్లు, అర్బన్ ప్రాంతాల్లో 192 రామ్ ఇన్ఫో, రూరల్ ప్రాంతాల్లో 984 సిఎంఎస్ కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 250 రకాల సేవల్ని అందించేవారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ సచివాలయాల్లో మీ సేవలను బదలాయించడంతో నిర్వాహకులు వీధిన పడ్డారు. దీంతో నిర్వహణా భారం ఎక్కువయ్యింది. కనీసం విద్యుత్ బిల్లులు, నెట్‌ఛార్జీలు కూడా రాని పరిస్థితి నెలకొంది. దీంతో వారు అనేకసార్లు ఆందోళనలు నిర్వహించారు. నిర్వహణా భారంతో సతమతమవుతున్నా తప్పనిసరి పరిస్థితుల్లో జీవనోపాధి కోసం కేంద్రాలను నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అందుతున్నవి 10 సేవలే

జనన, మరణ, కుల ధ్రువీకరణ పత్రాల సేవలతోపాటు, రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్, ఆరోగ్యం, పోలీస్ ఇలా పలు ప్రభుత్వ శాఖలకు చెందిన సేవలు 'మీ సేవ' కార్యాలయాల ద్వారానే ప్రజలకు గతంలో అందేవి. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, కొత్త కార్డులకు దరఖాస్తులు వంటి పనులు కూడా ఇక్కడే జరిగేవి. ప్రస్తుతం 1బి, అడగంల్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితర 10 సేవలే అందుతున్నాయి. గతంలో సరాసరి రోజులో ఉమ్మడి జిల్లాలో లక్షా 25 వేల ట్రాన్స్ క్షన్స్ జరిగేవి. వీటి ఆధారంగా దాదాపుగా రెండు వేల మంది ఆపరేటర్లు, సహాయకులు కొంతమేర ఉపాధిని పొందుతూ వారి కుటుంబాలను పోషించుకునే వారు. ఇప్పటికీ సెంటర్లు నిర్వహిస్తున్న వీరు ఆకలితో అలమటించే పరిస్థితులు నెలకొన్నాయి. ఒక్కో సెంటర్‌కు రూ.1.50 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ నిరంతరాయంగా సర్వీసులు అందిస్తూ ప్రజలకు సేవలు అందించినా కుటుంబాలను పోషించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని అంతా కోరుతున్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి

మీ సేవ కేంద్రాల ద్వారా అనేక సంవత్సరాలుగా సేవలందిస్తూ కొద్దో గొప్పో ఉపాధి పొందుతున్నాం. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మేమంతా రోడ్డున పడ్డాము. ఇప్పుడు ఎటువంటి కమీషన్ రావడం లేదు. నెట్, కరెంట్ బిల్లు, సర్టిఫికెట్ ఛార్జీలు అందడం లేదు. కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకుని రావాలి.

- వీరభద్రరావు గుప్తా, మీసేవ నిర్వాహకులు చోడవరం, రామచంద్రపురం మండలం.

పాలనా అంశాలపై మంత్రి దుర్గేష్ సమీక్ష



సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

పలు నియోజకవర్గాల పరిధిలో సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, రహదారుల మరమ్మతులు, సాగునీటి కాలువల నిర్వహణ, గ్రామీణ ప్రాంతాల్లో బస్సు సౌకర్యం, ఇళ్ల నిర్మాణాలు, రక్షిత తాగునీటి వ్యవస్థ, టిడ్కో గృహాల కేటాయింపులు తదితర అంశాలపై మంత్రి కందుల దుర్గేష్ గురువారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీ పురందేశ్వరితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమస్యల మూలం తెలుసుకుని అధికారుల స్థాయిలో సమన్వయంతో వాటి పరిష్కారం కోసం కృషి చెయ్యాలని, జిల్లాలో ఇకో, టెంపుల్, మెడికల్ పర్యాటకం దిశగా అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థులకు కిట్స్ పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని, బాలికా విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని, మాతృ మరణాలు శిశు మరణాలు లేకుండా చూడాలని, నూతన ప్రభుత్వ మార్గదర్శకాలతో జిల్లాను ముందు వరుసలో నిలపాలన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను కూలంకుషంగా అధ్యయనం చేసి, వాటి పరిష్కార దిశగా కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంఎల్‌సి వంక రవీంద్రనాథ్, రాజమండ్రి సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్, గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ వారి నియోజకవర్గాలో సమస్యలన వివరించారు.

రైతుబజార్ల ద్వారా నిత్యావసర సరుకులు

పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక క్వారీ సెంటర్ రైతు బజారులో కందిపప్పు, బియ్యం విక్రయించే స్టాల్స్‌ను మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ధరలను నియంత్రించేందుకు కందిపప్పు, బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతు బజార్ల ద్వారా విక్రయించాలని నిర్ణయం తీసుకుందన్నారు. నిఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి సభ్యులందరూ సమిష్టిగా పేదలకు మంచి చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఒక్కో వినియోగదారునికి తమ ఆధార్ కార్డుపై ఒక కేజీ కందిపప్పు రూ.160, కేజీ బియ్యం రూ.48కు విక్రయిస్తున్నట్టు చెప్పారు. రైతు బజార్‌లో విక్రయాలపై నిరంతరం అధికారులు పర్యవేక్షణ ఉంటుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి భాస్కర్, అర్బన్ తహశీల్దార్ ఆంజనేయులు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె.శ్రీనివాస్, ఎఎస్‌ఒ నాగాంజనేయులు, ఎంఎస్‌ఒ ఎం.నాగలక్ష్మి పాల్గొన్నారు.

వైజ్ కళాశాలకు అటానమస్ హోదా

ప్రజాశక్తి - నల్లజర్ల

ప్రకాశరావుపాలెంలోని వైజ్ ఇంజినీరింగ్ కాలేజీకి స్వయం ప్రతిపత్తి (అటానమస్) లభించిందని కళాశాల పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు నంధ్యాల భీష్మమూర్తి, ఆకుల త్రిమూర్తులు తెలిపారు. గురువారం కళాశాలలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణమూర్తి, త్రిమూర్తులు మాట్లాడారు. నాణ్యమైన, సాంకేతిక విద్యలో నూతన కోర్సులను అందించేందుకు స్వయం ప్రతిపత్తి హోదా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా విద్యా ప్రమాణాలు, పాఠ్యాంశాలను ఏర్పరచుకోవడానికి స్వేచ్ఛ లభిస్తుందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. అరవింద్ కుమార్ మాట్లాడుతూ యు.జి.సి. నిబంధనలకు అనుగుణంగా కొత్త కోర్సులు, ప్రోగ్రామ్లను రూపొందించుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు.

ట్రిపుల్ ఐటికి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-చాగల్లు, కడియం

చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి బొల్లా స్నేహ శ్రీకాకుళం ఐఐటికి ఎంపికైనట్టు హెచ్‌ఎం పి.వీర్రాజు తెలిపారు. విద్యార్థిని, తరగతి ఉపాధ్యాయుడు ఎం.సోమరాజు, విద్యా కమిటీ చైర్మన్ ముద్రగడ కాశీ భగవాన్, పేరెంట్స్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అభినందించారు. కడియం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారని హెచ్‌ఎం టి.సత్యనారాయణ తెలిపారు. పదో తరగతిలో 576 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం పొందిన తాండ్ర హేమ, 556 మార్కులు సాధించిన జక్కల భాను ప్రకాష్ శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారన్నారు. వారిని గొల్లపల్లి సత్యనారాయణ, ఎస్.శ్రీనివాస్, రఫీయుద్దీన్, శరత్, అక్షయ, సువర్ణవేణి అభినందించారు.

ఉత్తమ రైతుగా అన్నవరం

ప్రజాశక్తి-గోపాలపురం



అన్నవరం

ఉత్తమ పొగాకు రైతుగా పెద్దాపురం గ్రామానికి చెందిన కొర్లపాటి అన్నవరం రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. పొగాకు సాగులో ఆధునిక పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి సాధించినందుకు టుబాకో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా 24వ అవార్డ్స్ కార్యక్రమంలో ఎంపీలు పురందేశ్వరి, మహేష్ కుమార్ యాదవ్, ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు, గుంటూరు పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ ద్వారా అవార్డు అందుకున్నట్టు ఆయన తెలిపారు. వర్జీనియ పొగాకు పంట సాగులో ఆధునిక పద్ధతిలో ఎక్కువ పొగాకు దిగుబడి సాధించినందుకు రాష్ట్రస్థాయిలో ఆయనకు ఈ అవార్డు లభించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

అకడమిక్ క్యాలెండర్ విడుదల చేయాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉపాధ్యాయులకు అకడమిక్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఉపాధ్యాయులకు అకడమిక్ క్యాలెండర్ రిలీజ్ చేయకపోవడంతో సమయపాలనలో ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ఆగస్టులో కాకినాడలో నిర్వహించే యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. గురువారం చివటం పాఠశాలలో ఆయన పలు విషయాలపై మాట్లాడారు. ఎన్నికలకు ముందు నేటి విద్యాశాఖ మంత్రి లోకేష్ తమ ప్రభుత్వం రాగానే జిఒ 117 రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సిబిఎస్ఇ పరీక్ష విధానం రెండు వేరు వేరు పద్ధతులలో ఉండడంతో విద్యార్థులలో గందరగోళం ఏర్పడుతోందన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి, అన్ని రాష్ట్రాల్లోనూ ఒకే విధంగా నిర్వహించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదు తరగతులను ఉన్నత పాఠశాలకు విలీనం చేయడంతో, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడంలో జిఒ 117 పాత్ర అధికంగా ఉందన్నారు. ఈ జిఒను నాటి ప్రభుత్వం అత్యుత్సాహంతో రాష్ట్రంలో అమలు పరిచిందన్నారు. ఈ విలీనం ద్వారా తమ పిల్లలు దూరంలో ఉన్నత పాఠశాలలకు వెళ్లడం అవస్థ కలిగిస్తుందనే ఉద్దేశంతో పేద విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించడం మానివేశారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంగ్లీష్ విద్య పట్ల మక్కువ చూపిస్తున్నప్పటికీ, పాఠశాలలు కొనసాగుతాయా లేవా అనే అనుమానంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుంకట్ల వెంకటరత్నం, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఐ.రాంబాబు, ఎస్.లక్ష్మీనారాయణ, బి.రామారావు, ఎం.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జయకర్

బీమా రంగ సమస్యలపై ఎంపీకి వినతి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బీమా రంగంలో నెలకొన్న సమస్యలపై ఇన్సూరెన్స్ కార్పరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎంపీ పురందేశ్వరిని కలిసి గురుఆవరం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీమా ఉద్యోగ సంఘ నాయకులు, జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై 18 శాతం జిఎస్‌టి విధించడం ద్వారా పాలసీ దారులపై భారం పడుతోందని, బీమా రంగ అభవృద్ధికి కూడా ఆటంకంగా ఉందని తెలిపారు. జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలో కొత్త ఆస్తి పన్ను విధానంలో మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీమా ఉద్యోగ సంఘం అధ్యక్షుడు జి.రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్, ఎ.సుబ్బారావు, వి.ఈశ్వర రావు, పిఎస్ఎన్.రాజు, ఆర్.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బోధనపై విద్యార్థుల భవిత

ప్రజాశక్తి-కడియం

విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల బోధనపైనే ఆధారపడి ఉంటుందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌ను టిఎన్‌యుఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.జయరాజు కలెక్టరేట్ ఛాంబర్లో గురువారం గౌరవపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్‌యుఎస్ గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నట్లు జయరాజ్ పేర్కొన్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడు విశ్రాంత ఎంఇఒ వి.జపతిరాయ్, ప్రకాష్, కృష్ణమూర్తి, సతీష్‌బాబు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

విద్యార్థులకు కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-బిక్కవోలు

మెల్లూరు హైస్కూల్లో సర్పంచ్ సాయిరాం, ఆరికరేవుల సర్పంచ్ రెడ్డి నాగవేణి కుమారి గురువారం విద్యార్థులకు 130 కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయిరాం మాట్లాడుతూ ప్రభుత్వ విచ్చే ప్రోత్సాకాలను వినియోగించుకుని మంచి విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు చిన్న అచ్యుతరామయ్య, బాబులు, కొర్ల వినాయకరావు, మహిపాల సోమినాయుడు, కొర్ల నాగేశ్వరరావు, ఎంపిటిసి కొర్ల చక్రధర్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపర్చాలి

ప్రజాశక్తి-గోపాలపురం

కార్పొరేట్ సంస్థలకు దీటుగా విద్యార్థుల శక్తి సామర్థ్యాలు మెరుగు పరిచేందుకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వర సూచించారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో హెచ్‌ఎంల సమావేశంలో వారు మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యతగా ఉండాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, మెనూ చార్ట్ బోర్డు పాఠశాలలో ఉండాలని అన్నారు. విద్యార్థుల రోల్ పెంచడంలో ఉపాధ్యాయులు టీమ్ వర్క్ చేయాలని, నాడు-నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థుల ఎకడమిక్ స్టాండర్డ్స్ మెరుగు పరచాలని, డయోరియాపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన నీరు అందుబాటులో ఉంచాలన్నారు. నీటి కాలుష్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, టాయిలెట్లు శుభ్రంగా ఉండాలని, పాఠశాల పరిశుభ్రత మొదలగు అంశాలపై మాట్లాడారు. కార్పొరేట్‌కు దీటుగా విద్య అందించి విద్యార్థులు ఉత్తీర్ణతా శాతం పెంచాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యని అందించి విద్యార్థినీ విద్యార్థుల శక్తి సామర్థ్యాలను గణనీయంగా మెరుగుపరచాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి తప్పనిసరిగా సమయానికే పాఠశాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూరం నారాయణరావు, లక్ష్మీ ప్రసాద్, ఎన్‌సిహెచ్.రత్న కుమారి, బోడా వెంకటలక్ష్మి, జయ కుమారి, విజయ్ కుమార్, మోహన్‌రావు, కృష్ణ ప్రసాద్, కాకి పోసియ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులు

కరాటేతో విద్యార్థినుల్లో మానసిక ధైర్యం

ప్రజాశక్తి -తాళ్లపూడి

విద్యార్థుల్లో మానసిక ధైర్యం పెంపొందించడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ వివి.అనీష్ అన్నారు. ఈ పాఠశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన కరాటే విద్య క్లాసులను గురువారం కరస్పాండెంట్ ప్రారంభించారు. ఆడపిల్లలకు కరాటే నేర్పించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కరాటే టీచర్ జి.లక్ష్మీ సంధ్య పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్


కోటిలింగాలపేటలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గురువారం ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటిలింగాలపేటలో దశాబ్దాలుగా ఉన్న సమస్య అని పైనుంచి వచ్చే వర్షపు నీరు కిందికి పోయే మార్గం లేనందున ఇక్కడే స్టోరేజ్ అవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనికి శాశ్వత పరిష్కారాన్ని చేపట్టే దిశగాచర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఉన్న ప్రభుత్వం ఈ ప్రాజెక్టును సంపూర్ణంగా నిర్లక్ష్యం చేసిందన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి పంపింగ్ స్కీం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఈ ప్రాంత వాసుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమం మున్సిపల్ అదనపు కమిషనర్ సిపిఎం సత్యవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పంపై అవగాహన

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉన్నమట్ల మనశ్శాంతి అధ్యక్షతన ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ సంకల్పంపై వివిధ వ్యాపార సంస్థల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్.రవికుమార్, వార్డు సభ్యులు గ్రంధి నాగ వీర వెంకట సుబ్బారావు గుప్తా, వ్యాపార సంస్థల అసోసియేషన్ నాయకులు గ్రంధి వెంకటేశ్వరరావు, గ్రంధి రాంబాబు పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

ప్రపంచ జనాభా దినోత్సవాలను గురువారం జిల్లావ్యాప్తంగా పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం రూరల్ జనాభా దినోత్సవం సందర్భంగా చేపట్టిన ర్యాలీని కలెక్టర్ కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, మాత ఆరోగ్యం, మానవ హక్కులు వంటి జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడమే ప్రపంచ జనాభా దినోత్సవ ముఖ్య లక్ష్యం అన్నారు. సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి వాసు, మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, అదనపు వైద్యాధికారి డాక్టర్ వసుంధర, ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి బాబు, డిఎంఒ సత్య కుమార్, వసంత లక్ష్మి, కుమార స్వామి పాల్గొన్నారు.

నల్లజర్ల వైద్య ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం 10 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. వైద్యులు డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ మహ్మద్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కెల్లా వాసు, ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇవాంజలిన్ అశోక్ ఆపరేషన్లు చేయించుకున్న వారికి పండ్లు, పోషకాహారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాసరావు, కూచిపూడి ఉదయ భాస్కరరావు, మహమ్మద్ ఇలియాస్ షరీఫ్, బద్రి వీర శేఖర్ రావు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. జనాభా నియంత్రణపై అవగాహన కల్పించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరవు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ పి.భాగ్యలక్ష్మి ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్‌వి ప్రసాద్, డాక్టర్ ఆర్.ఉషాదేవి మాట్లాడారు. జనాభా నియంత్రణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, చిన్న కుటుంబం ఆర్థికంగా సమాజంలో ఎదగడానికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం, పబ్లిక్ హెల్త్ నర్స్ కెడివిఎల్ కుమారి,ఆరోగ్య పర్యవేక్షకులు జిన్నూరి శ్రీనివాసు, నాగమణి పాల్గొన్నారు.

చాగల్లు స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యాన బ్రాహ్మణగూడెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమమోలో డాక్టర్ దేవి, వి.పద్మ, ఎ.రామచంద్రరావు, సూపర్‌వైజర్, ఎస్ సారమ్మ, ఎం.రాజశేఖర్, బి.నరసమ్మ పాల్గొన్నారు.



రాజమండ్రిలో జనాభా దినోత్సవ ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ

ఎరువులు, పురుగు మందుల డీలర్ల శిక్షణ

ప్రజాశక్తి - సీతానగరం

కోరుకొండ ఎంపిడిఒ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు ఆధ్వర్యంలో గురువారం విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగుల మందు డీలర్లు ఎంఎల్ఎను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఎల్ఎ బలరామకృష్ణ మాట్లాడుతూ రైతులకు రెండు పంటలకు అవసరమైన సాగునీరు పుష్కలంగా సకాలంలో అందిస్తానని, వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, పనిముట్లు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

ప్రజాశక్తి -గోకవరం

మండల కేంద్రమైన గోకవరంలోని ఎంపిపి స్కూల్ విద్యార్థులకు గురువారం టిడిపి నాయకులు మోర్త చిట్టిబాబు, బూత్ కన్వీనర్ చిగురుపల్లి రాజు విద్యార్థులకు యూనిఫామ్, స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

ఒక బాలిక కనబడటం లేదని ఇచ్చిన ఫిర్యాదుపై గురువారం సీతానగరం పోలీసులు కేసు నమోదు చేశారు. సీతానగరం గ్రామానికి చెందిన మన్యం భువన లక్ష్మీ తన 15 సంవత్సరాల కుమార్తె గురువారం ఉదయం నుంచి కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

ఇసుక లారీలు సీజ్

ప్రజాశక్తి-పెరవలి

జాతీయ రహదారిపై అక్రమంగా ఇసుకత తరలిస్తున్న 7 ఇసుక లారీలను సీజ్ చేసినట్లు ఎస్ఇబి అధికారులు తెలిపారు. ఏ విధమైన పర్మిట్లు, బిల్లులు లేకుండా కోనసీమ జిల్లా గోపాలపురం ఇసుక ర్యాంప్ నుంచి బుధవారం రాత్రి 10:30 గంటల సమయంలో పెరవలి వైపు వస్తున్న ఇసుక లారీలను సీజ్ చేసి ఉన్నత అధికారుల ఆదేశాలతో నిడదవోలు ఎస్ఇబి కార్యాలయానికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామ శివారు బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సూరంపాలెం గ్రామానికి చెందిన కడియాల మణికంఠ, ఇజ్జాపురెడ్డి సత్యనారాయణ, కందుల రాగూర్, అరవపల్లి శ్రీనివాస్ కలసి దొడ్డుపట్ల శ్రీను కారులో పెద్దాపురం వెళ్లారు. అర్ధరాత్రి తిరుగుపయనమయ్యారు. వారు సూరంపాలెం గ్రామ శివారు చెరువు వద్దకు వచ్చేసరికి వేగంగా వస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి అనంతరం పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో కడియాల మణికంఠ తీవ్రంగా గాయపడ్డాడు. పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మణికంఠ మృతి చెందినట్టు గుర్తించారు. మతుని సోదరుడు కడియాల కిషోర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

తణుకురాజు కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ సంఘాల్లో పనిచేసిన మందనక్క తణుకురాజు ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గురువారం పరామర్శించారు. తణుకురాజు చేసిన సేవలు ఆదర్శనీయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కూరాకుల సింహాచలం, రుద్రవరపు భూలోకం, విప్పర్తి శ్రీనివాసరావు, పులపకూర గోపాలకృష్ణ తదితరులు పరామర్శించారు.



బాబి దంపతులను సత్కరిస్తున్న నిర్వాహకులు

సీనియర్ గాయకులు బడుగు బాబికి పురస్కారం

ప్రజాశక్తి - సామర్లకోట

అల్లూరి సీతారామరాజు నాటకాకళా పరిషత్ 40వ వార్షికోత్సవం సందర్భంగా "కళారంగా విశిష్ట ప్రతిభా" పురస్కారన్ని సామర్లకోటకు చెందిన ప్రముఖ సినీ గాయకులు బడుగు సీతారామరాజు(బాబి) అందుకున్నారు. 40వ వార్షికోత్సవం సందర్భంగా కాకినాడ సూర్యకళా మందిరంలో ఈనెల 11 నుంచి 14 వరకూ జరిగే నాటక పోటీల కార్యక్రమంలో భాగంగా తొలిరోజు నిర్వహించిన కార్యక్రమంలో బాబికి నిర్వాహకులు ఈ పురస్కారాన్ని అందించారు. కళా వేదిక అధ్యక్షులు కర్రి అచ్యుత రామారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెఎన్‌టియుకె విసి డాక్టర్ జివిఆర్.ప్రసాదరాజు, సంగీత కళానిధి పెద్దాడ సూర్యకుమారి, కళావేదిక గౌరవాధ్యక్షులు కర్రి భామిరెడ్డి, పెద్దిరెడ్డి సతీష్, పారిశ్రామికవేత్త ఉండవల్లి రంగారావు, మునుగంటి వెంకట్రావు హాజరయ్యారు.

యానాం వార్తలు



ఎంఎల్ఎకు సమస్యలను వివరిస్తున్న రైతు సంఘం నాయకులు

ఎంఎల్ఎను కలిసిన రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను దరియాలతిప్ప రైతు సంఘం నూతన కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఎంఎల్ఎ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎను వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. అలాగే ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామిని, పిడబ్ల్యుడి అధికారులను వారు కలిశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తిరుకోటి భైరవస్వామి, ఉపాధ్యక్షుడు వాకపల్లి సుబ్బారావు, సెక్రటరీ మట్టా రాంబాబు, జాయింట్ సెక్రటరీ సబ్బతి రాంబాబు, ట్రెజరర్ సబ్బతి లోకేశ్వరరావు, సభ్యులు సొసైటీ ప్రెసిడెంట్ కోరుకొండ ఆనందరావు, మెల్లం చిన్నా పాల్గొన్నారు.

వరదలపై ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి - యానాం

ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో వరదలు వచ్చే అవకాశం ఉన్నందున స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆర్ఎఒ మునిస్వామితో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, దానికి సంబంధించిన శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్న చిన్న కల్వర్టులను ఇసుక బస్తాలతో ముందుగానే మూసివేయాలన్నారు.



బస్‌స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారిపై కుక్కల సంచారం

వీధి కుక్కల స్వైర విహారం

ప్రజాశక్తి - యానాం

యానాంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక ప్రభుత్వ ఆఫీసుల వద్ద కుక్కలు రోడ్డుకు అడ్డంగా, గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. పాఠశాలలకు వెళ్ళే చిన్నారులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రిపూట ద్విచక్ర వాహనదారుల వెంటపడి మరీ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల బెడద యానాంలో ఎక్కువగా ఉందని మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వీధి కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

2వ రోజుకు 'సాగర్ కవచ్'

ప్రజాశక్తి - యానాం

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సాగర్ కవచ్ కార్యక్రమం యానాంలో రెండో రోజూ కొనసాగింది. సాగర తీరంలో తనిఖీలు నిర్వహించారు. గురువారం యానాం వచ్చిన రెడ్‌ఫోర్స్ సభ్యులను యానాం ఎస్‌పి రాజశేఖరన్ ఆధ్వర్యంలో జెండా స్థంభం వద్ద పట్టుకున్నారు. వారి వివరాలను నమోదు చేశారు. ఎపి వెంబడి ఉన్న సముద్రజలాల పరిధిలో సమగ్రతీరభద్రతకై ఈనెల 10,11 తేదీల్లో సాగర్ కవచ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇండియన్ కోస్టుగార్డు, ఇండియన్ నేవీ, కోస్టల్ సెక్యూటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని ఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిడ్డేమీల్స్ నిర్వహణపై అసంతృప్తి

ప్రజాశక్తి- సామర్లకోట

సామర్లకోట మండలంలోని నవర గ్రామ ఉన్నత పాఠశాలలో మిడ్డీమీల్స్ నిర్వహణపై విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వరరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. ఆహార పదార్థాలు రుచి చూశారు. సాంబారు రుచిగా లేదని పొగ వాసన వస్తుందని, గుడ్డు కూడా సరిగా ఉడికించలేనట్టు గుర్తించారు. రాగి జావ భోజనంతో పాటుగా తీసుకొస్తున్నారని దీనివల్ల జావ తీసుకోవడం లేదని చెప్పారు. భోజనం రుచిగా ఉండట్లేదని పలువురు విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ పాఠశాలకు శ్రీ అల్లూరి సీతారామరాజు ఎడ్యుకేషనల్ సొసైటీ భోజనం సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. పాఠశాల పరిసరాలు, ఆర్ఓ ప్లాంట్ నిర్వహణ, శానిటేషన్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతుల కల్పనపై దృష్టి : డిఇఒ

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిఇఒ రమేష్ సూచించారు. స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో మండల విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేజ్ -2 ద్వారా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఇఒలు, హెచ్‌ఎంలు దీనికి సంబంధించి రెండు రోజుల్లో అన్ని రికార్డులు పూర్తి చేసి పంపించాలన్నారు. ఈ సమావేశంలో డివైఇఒ వెంకటేశ్వరరావు, డిసిఇబి సెక్రటరీ ఎం.వెంకట్రావు, డిఇ నాగేంద్ర, పెద్దాపురం మండల విద్యాశాఖ అధికారులు చౌదరి, శర్మ తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ మీటింగ్ నిర్వహించాలని సిఐటియు వినతి

ప్రజాశక్తి - కాకినాడ



కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న క్షేత్ర స్థాయి కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నగర పాలక సంస్థ కమిషనర్ జె.వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర సహాయ కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడారు. 2023 డిసెంబర్, 2024 జనవరి మధ్యలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మె సమయంలో జాయింట్ మీటింగ్స్ ఏర్పాటు చేసి స్థానికంగా కొన్ని సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేశారన్నారు. ప్రస్తుత కమిషనర్ సహా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. అయితే క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో యూనియన్ ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు మందపల్లి సూర్య ప్రకాష్, సప్పా అప్పన్న ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

కాకినాడ జిల్లాలోని పలు మండలాల్లో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అవగాహన ర్యాలీలు, సదస్సులతోపాటు, విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని, అందుకు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువతను దేశ అభివృద్ధి వనరులుగా మలచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన బి.సందీప్, వి.హిమబిందు, ఎం.శ్రీకళ్యాణ్‌లకు ఆయన ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, ఎల్.దివాకరరావు, వాలంటీర్లు పాల్గొన్నారు. **పిఠాపురం** మంగాయమ్మరావుపేటలో అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కుమార్ మాట్లాడారు. ఈ కార్య క్రమంలో సిహెచ్‌సి డాక్టర్ వినయ్, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. **గండేపల్లి** సూరంపాలెం ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విలాస్‌అనిల్ చవాన్, వైస్ ప్రిన్సిపల్ పి.నాగేశ్వర్‌రావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బికె.విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విలాస్‌అనిల్‌చవాన్ మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే స్థానిక పిహెచ్‌సిలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కెవి.నరేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి.సురేంద్ర, హెల్త్ సూపర్‌వైజర్లు ఎఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **తాళ్లరేవు** గాడిమొగ పిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రతినిధులు కుమారి, కుమార్, నెహ్రూ రాణి, రంజని, లక్ష్మీ, సాయి, చంద్రకళ, జ్యోతి, రమేష్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థికి ప్రశంసాపత్రం ఇస్తున్న ప్రిన్సిపల్



విద్యార్థులకు మెమొంటోలు ఇస్తున్న నాయుడు

ట్రిపుల్ ఐటికి 12 మంది గొల్లప్రోలు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - పిఠాపురం

గొల్లప్రోలు మండలం నుంచి 12 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. పదో తరగతిలో 587 మార్కులు సాధించిన గొల్లప్రోలు పట్టణానికి చెందిన జడ్‌పి ఉన్నత పాఠశాల హై స్కూల్ విద్యార్థి గోనెల షణ్ముఖేశ్వర్ జిల్లాలో ఐదో ర్యాంకు సాధించారు. గొల్లప్రోలు జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి గోనెల షణ్ముఖేశ్వర్, దుర్గాడ హై స్కూల్ నుంచి డి.శ్రీహర్ష, శ్రీచక్రహరి, చేబ్రోలు హైస్కూల్ నుంచి పి.వినయ్, కె.విద్యజ్యోతి, వన్నెపూడి హై స్కూల్ నుంచి డి.అపర్ణ, తాటిపర్తి హై స్కూల్ నుంచి జి.శివగంగ, జి.అంజన, గొల్లప్రోలు బాలికల హైస్కూల్ నుంచి సిహెచ్.సాయిలక్ష్మి, లక్ష్మీ శరణ్య, జీవన సిద్దు, సంధ్య ఎంపికయ్యారు. వీరిని స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

బ్యాంకుల ఒత్తిడి నుంచి విముక్తి కల్పించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

టిడ్కో అపార్ట్‌మెంట్లకు సంబంధించి బకాయిలు చెల్లించాలని బ్యాంకుల నుంచి నోటీసులు, ఒత్తిడి రావడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని లబ్ధిదార మహిళలు జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామికి మొరపెట్టుకున్నారు. జనసేన కార్యాలయంలో వారు గురువారం ఆయన్ని కలిశారు. బ్యాంకు రుణాల వల్ల పడుతున్న ఇబ్బందులు వివరించారు. రెండేళ్ల క్రితం బి-కేటగిరి వారు రూ.3.25 లక్షలు, సి కేటగిరి వారు రూ.3.65లక్షలు చెల్లించాలని సంతకాలు పెట్టించుకున్నారన్నారు. సంతకాలు పెట్టిన నాటి నంచి వాయిదాలు కట్టాలంటూ బ్యాంకుల నుంచి ఒత్తిడి చేస్తున్నారన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా తమ ఖాతాల్లో పడిన మొత్తాలను జమ చేసుకుంటున్నారని వాపోయారు. దీనిపై రామస్వామి స్పందిస్తూ ఈ అంశాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం చేస్తాననిహామీ ఇచ్చారు.

సబ్సిడీ బియ్యం, కందిపప్పు అమ్మకాలు ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

రైతు బజార్లలో సబ్సిడీ కందిపప్పు, బియ్యం అమ్మకాలను గురువారం ప్రారంభించారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద గల రైతు బజారులో రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. దేశవాళీ కందిపప్పు కిలో రూ.160, కిలో రూ.49లకు స్టీమ్ బియ్యం, రూ.48లకు రా రైస్ విక్రయాలు చేస్తున్నామని రైతుబజారు ఎస్టేట్ ఆఫీసర్ కె.కృష్ణారావు తెలిపారు.

CHANGE OF NAME

My Old Name is KANCHARLA VENKATA NARASIMHA RAO. My New and changed name is KANCHERLA VENKATA NARASIMHA RAO. Since today onwards Iam calling as **KANCHERLA VENKATA NARASIMHA RAO.**

Kancherla Venkata Narasimha Rao
D.No. 73-22-8/8, Flat No.301,
Narayana Elite,
Gopala Nagar Puntha Road,
NARAYANAPURAM
Rajamahendravaram-533103

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు పట్టణం, ఇందిరానగర్‌కు చెందిన బోరిశెట్టి సలోమి, W/o. నాగేంద్రబాబు అనే నాకు పాస్‌పోర్టు నెంబరు **W6226154** కలదు. నేను మా కుటుంబము అద్దె ఇల్లు మారే క్రమంలో పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికినను కనిపించలేదు. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు అందజేయగలరు.

బోరిశెట్టి సలోమి
W/o. నాగేంద్రబాబు
ఇందిరానగర్, డో.నెం. 13-12-23
నిడదవోలు, తూ॥గో॥జిల్లా
సెల్: 9059037175

పాస్‌బుక్, దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, తిరుగుడుమెట్ట పంచాయతి చెందిన పాలకుర్తి సుజాత, W/o. నవీన్ కు చెందిన పంచాయతి పరిధి 146/2 సర్వే నెంబరులో 41 సెంట్లు భూమికి సంబంధించి దస్తావేజులు నా వ్యక్తిగత పనులు నిమిత్తం మోటారు బైక్ మీద జిరాక్స్ నిమిత్తం తాళ్ళపూడి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

పాలకుర్తి సుజాత
W/o. గెరట నవీన్
తిరుగుడుమెట్ట గ్రామం
తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా
సెల్: 9491113334

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A.No.114/2023 in O.S.No.469/2022

Between:
Chilukuri Chandrasekhar ...Petitioner/plaintiff
And
Mallipudi satheesh and Others ...Respondents/Defendants

To.
R2.G.P.R. housing private Limited, Rep.by its General Managar, Garikapaati Laxmi Prasad, S/o.Siva Rama kishnayya, Hindu, Aged 34 Yrs, D.No.6-6-2, T.Nagar, Rajamahendravaram. ...2nd Respondent/Defendant

పై నంబరు గ్రంథంలో 2వ రెస్పాండెంటు/డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు ఈ అడ్రస్‌లో లేరని తిరిగివచ్చుచున్నవి. కావున **ది.29-7-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథం మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.

రాజమండ్రి **కె.హనుమంతరావు**
5-7-2024 అడ్వకేటు,రాజమండ్రి.

In the Court of the Principal Senior Civil Judge, Kakinada
O.S. No. 53/2023

Between:
Dulam Durga Kalyan Kumar, S/o. Satyanarayana, aged 35 years, Business, R/o. 2-64, Velampeta, Turangi Village, Kakinada Rural Mandal ***...Plaintiff***
AND
1. Lanke Parasuramudu, S/o. Satyam, aged 38 years, Business, R/o. D.No. 62-10-32/5, Jagannaickpur, Kakinada.
2. Lanke Bhavani, W/o. Parasuramudu, aged 33 years, Land... R/o. D.No. 62-10-32/5, Jagannaickpur, Kakinada.

...Defendants (D1 & D2)

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు దావా సమన్లు పంపిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 15-7-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

AYALURI VENKATA RAMA RAO
Advocate, Kakinada
Cell: 9848093083

NOTICE
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PITHAPURAM
O.S.No.44 of 2023

Between:
Randi Talupulamma @Lakshmi ***...Plaintiff***
AND
Barla Atchiraju and others ***...Defendants***

TO.
D5: Barla Shanmuk Sandeep S/o Late Govindarao, 20 years, Student, D.No: 3- 155, P.Timmapuram, Pithapuram mandal, Pithapuram JCJ
D6: Barla Karteek S/o Late Govindarao, 19 years, Student, D.No:.3-155, P.Timmapuram, Pithapuram mandal, Pithapuram JCJ
...Defendants 5 & 6

Whereas the Plaintiff filed the above suit against you and others and Hon'ble Court ordered suit summons in the suit, you viz., 5th and 6th Defendants and you evaded to receive summons in the Suit. The Hon'ble Senior Civil Judge, Pithapuram ordered service of summons by Publication and hence you are hereby called upon to appear before the court **on 06-08-2024 at 10.30 A.M** and if you fail to do so the suit will be decided in your absence

ADVOCATE FOR PLAINTIFF
VARANASI VEERABHADRA RAO
Peddapuram
Mobile: 9059038580

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 45/2022
O.S. 38/2011

Between:
DHR: కక్కిరాల వెంకట జగన్ మోహనరావు, S/o. అప్పాలరాజు, 53 సం॥లు, పు॥, వ్యవసాయం, సా॥ గూటాల, పోలవరం మండలం, KPCJC
Vs
JDR: షావుకారు సింహాచలం, S/o. వెంకట్రావు, 49 సం॥లు, పు॥, డో.నెం. 16-12-35, కాంట్రాక్టర్, మండల ప్రజాపరిషత్ వెనుక, శ్రీనివాసపురం, సా॥ కొవ్వూరు, కొవ్వూరు మండలం, KPCJC.

పై నెంబరు E.P. పిటీషనులో JDR నకు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్టు ద్వారా ఎన్నిసార్లు Order 21, Rule 22 CPC ప్రకారం నోటీసులు పంపిననూ JDr నోటీసులు తీసుకొని ఉండలేదు. కాబట్టి పై నెంబరు E.P. పిటీషనులో JDR కు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట **ది. 30-7-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్ననూ తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున E.P. పిటీషను తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

కొవ్వూరు **ఎన్.రవిబాబు**
ది.08-7-2024 అడ్వకేట్, కొవ్వూరు

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కబడ్డీ వీధిలోని మున్సిపల్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు గురువారం పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సూరిబాబురాజు పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యా ప్రమాణాల పెంపునకు కృషి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిమ్మకాయల రంగనాగ్, జనసేన పట్టణ అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, టిడిపి వార్డు ఇన్‌ఛార్జి కడియాల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పెద్దాపురం 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, పెద్దాపురం
E.P. 27/2023, O.S. 172/2022

Between:
దేసిన బుల్లెమ్మాయి ***...DHR***
AND
1. కానూరి వీరభద్రరావు (died)
2. కానూరి రామలింగేశ్వరరావు ***...JDR's***

2nd JDR: కానూరి రామలింగేశ్వరరావు, S/o. లేటు వీరభద్రరావు, డో.నెం. 3-140, గంగాధరమ్మ వీధి, ఆర్.బి.పట్నం గ్రామం, పెద్దాపురం మండలం.

పై నంబరు గ్రంధము నందు మీకు ఎన్నిమార్లు నోటీసు మరియు పోస్టల్ RP లను పంపినప్పటికి తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకముగా తిప్పివేయుచున్నారు. కావున సదరు పై నంబరు E.P. **ది. 05-08-2024న వాయిదా అయ్యి ఉన్నది. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉంటే తెలియజేయవలెను లేనియెడల మీపై పరోక్షముగా కోర్టు వారు పిటీషన్‌ను తీర్మానించెదరు అని తెలియజేయడం అయినది.

(By Order)
G.SATYANARAYANA
G.VINAY TEJA
Advocates, Peddapuram

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 236/2023

బిట్వీన్:
గుడివాడ ఉమా శంకర్ **-వాది**
Vs
మహ్మద్ అబ్దుల్ ఆరిఫ్ **-ప్రతివాది**

ప్రతివాది: మహ్మద్ అబ్దుల్ ఆరిఫ్, S/o. ఎం.ఎ.రౌఫ్, 53 సం॥రంలు, డోర్ నెం. 68-1-26ఎ, గోకులం వీధి, అశోక్ నగర్, కాకినాడ.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం ది. 05-8-2024 కు వాయిదా వేసియున్నారు.

కావున మీరు స్వయంగా గాని, ప్లీడరు గారు ద్వారా గాని **ది. 05-08-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

ఎన్.వి.యస్.మూర్తి (బాలు)
కె.ఎం.ఎల్.గణేష్
అడ్వకేట్స్, పెద్దాపురం

NOTICE
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: PEDDAPURAM
I.P.No. 7 of 2024

Between:
Savalarapu Krishna ***...Petitioner***
AND
Chodavarapu Anil Kumar and others ***...Respondents***

Respondents:
R1: Chodavarapu Anilkumar, S/o Srinivasarao Srinivas, Aged 32 years, Private employment (Kakinada), D.No.6-2621, Sal Centre, Katravulapalli, Jaggampeta Mandalam Peddapuram J.C.J.
R2: Tottulla Ramana S/o Burayya, aged 40 years, Business, Ramalayam Veedhi, Neeladriraopeta, Gandepalli Mandal, Peddapuram JCJ
R3: Thota Sathibabu S/o Musili, aged 45 years, Business, Munasa bugari Veedhi, Settibalijapeta, Gollaprolu, Gollaprolu Mandal, Tuni JCJ
R4: Sunkara Simhadri S/o Seetha Rammayya, aged 48 years, Business, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ
R5: Thota Nallababu @ Subbarao S/o Venkata Rao, aged 49 years, Business, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ
R6: Sedagam Venkata Lakshmi W/o Raju, aged 39 years, Property, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ
R7: Thota Lachababu S/o Vishnu, aged 45 years, Business, Ramalaskhmi Home needs, Ramalayam Veedhi, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ
R8: Ravu Sattibabu S/o Dasu, 44 years, Business, D.No. 2-22, Kothapeta Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ
R9: Rela Nagu W/o Ravana, aged 46 years, Property, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ
R10: Rela Ravana S/o Paparao, aged 50 years, Business, Sunkara Veedhi, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ
R11: Savalarapu Apparao S/o Applalaraju, aged 47 years, Business, Apparaopeta, Katravulapalli, Jaggampeta Mandal, Peddapuram JCJ
R12: M/s Veritas Finance Private Limited, SKCL Central Square 1, South Wing, 1st Floor, Unit # C28-C 35, Cipet Road, Thiruvika Industrial Estate, Gindy, Chennai-600032 represented by its Authorized Signatory Mr. Arul Selvam
R13: The Official Receiver, District Court, Rajahmahendravaram

Whereas the above named Petitioner filed the above Petition to declare him as an insolvent under Section 10 of Provincial Insolvency Act, the Hon'ble Court ordered notice calling for objections if any from you and others, and if anybody has objections you are hereby called upon to appear yourself or through your advocate before the Hon'ble Court **on 15-07-2024 at 10.30 A.M** and submit the objections, Else the petition will decided as if there are no objections

VARANASI VEERABHADRA RAO
ADVOCATE FOR PETITIONER
Peddapuram, Cell: 9059038580

ఆసుపత్రిలో పార్కింగ్ ఇబ్బందులు

ప్రజాశక్తి - తాళ్లరేవు



ఆవరణలో అడ్డదిడ్డంగా పార్కింగ్ దృశ్యం

స్థానిక సిహెచ్‌సి ఆవరణలో పార్కింగ్ ఇబ్బందులు తప్పడం లేదు. ఆసుపత్రిలో పార్కింగ్ సౌకర్యం కొరకు ప్రత్యేక స్థలం ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో ఇసుక గుట్టలు, రాళ్లు ఉండటంతో ఆసుపత్రికి వచ్చిన వారు తోపాటు, ఆసుపత్రి అధికారులు, సిబ్బంది ప్రధాన ద్వారానికి ఇరువైపులా కార్లు, ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో అంబులెన్స్ వెళ్లడం ఎలా ఉన్నా నడిచి వెళ్లే దారి లేక రోగులు నానా అవస్థలు పడుతు న్నారు. ప్రసూతి వార్డుకు వెళ్లడానికి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. రోగుల ఇబ్బం దులను దృష్టిలో పెట్టుకుని ఆసుపత్రి ఆవరణ లో ఉన్న ఇసుక, రాళ్లను తొలగించడంతోపాటు, పార్కింగ్ విధానాన్ని సరి చేయాలని రోగులు కోరుతున్నారు.

పోయినవి

మా తల్లిగారైన లేటు పచ్చిగోళ్ళ రోహిణి గారి పేరున ఉన్న పికాడిలి ఆగ్రో లిమిటెడ్ షేర్ సర్టిఫికెట్లు, అమలాపురం గాంధీ బజార్‌లోని మా ఇంటి వద్ద నుండి మెయిన్‌రోడ్డు నందు గల మా షాపునకు వెళుతున్నప్పుడు ది. 10-6-2024న పడిపోయినవి. వాటి వివరములు

	F.No.	C.No.	D.No.	
1.	0006688	00152172	025254371 to 4670	300 షేర్లు
2.	0006688	00158871	049778041 to 8640	600 షేర్లు

ఇవి దొరికినవారు ఈక్రింది అడ్రస్ వార్కి తెలియపరచవలసినదిగా కోరుచున్నాము.

పచ్చిగోళ్ళ సత్యనారాయణరావు
డో.నెం. 8-4-104, గాంధీ బజార్, అమలాపురం, సెల్: 9490423456

జగన్నాథపురం ప్రాంతానికి ప్రత్యేక నీటి ప్రాజెక్టు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జగన్నాథపురం ప్రాంత ప్రజలకు సమృద్ధిగా మంచినీరు అందించేందుకు ప్రత్యేక ప్రాజెక్ట్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిటీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) అధికారులను కోరారు. గురువారం ఆయన కమిషనర్ జె.వెంకటరావు, ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి అరట్లకట్ట జలాశయాన్ని సందర్శించారు. అక్కడి నుంచి జగన్నాథపురం ప్రాంతానికి నేరుగా మంచినీటిని అందించేందుకు ఉన్న అవకాశాలు, ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వనమాడి మాట్లాడుతూ నేరుగా అరట్లకట్ట నుంచి మంచినీటి సరఫరా జరిగితే జగన్నాథపురం ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటరావు మాట్లాడుతూ త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. వారి వెంట ఎస్ఇ పి.సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఇ వెంకటరావు, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు ఉన్నారు. అనంతరం వారు మహాలక్ష్మి నగర్ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ కుండీల్లో నీటి నిల్వలు గుర్తించారు. వాటిని తొలగించుకోవాలని ప్రజలకు సూచించారు.

పురపాలక సంఘ కార్యాలయం, రామచంద్రాపురం

ఆర్.ఓ.సి. నెం. 2350/2012-ఏ2 తేది: 11-07-2024

బహిరంగ వేలం నోటీసు

రామచంద్రపురం పురపాలక సంఘమునకు చెందిన ఈ దిగువ నుదహరించిన ఏరియాలో గల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో గల షాపులు అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు నెలసరి అద్దెకు ఇచ్చు పద్ధతిపై ది. 19-07-2024వ తేదీ ఉదయం 11.00 గం॥లకు ఈ పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీ కమిషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. ధరావత్తు మొత్తము రూ. 30,000/- మరియు రూ. 1,00,000/-ల విలువ గల సాల్వెన్సీ దాఖలు చేసి పాటలో పాల్గొనవలెను మరియు సదరు సాల్వెన్సీపై ఏవిధమైన న్యాయపరమైన చట్టపరమైన ఇతర లావాదేవీలు ఉండరాదు.

వ.నెం.	ఏరియా	షాపు నెం.
1	శ్రీ ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు షాపింగ్ కాంప్లెక్స్	3, 6, 7, 8, 10, 11, 18, 20, 21
2	శ్రీ నందివాడ సత్యనారాయణ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్	2, 6, 8
3	మార్కెట్ ఏరియాలో గల షాపింగ్ కాంప్లెక్స్	1, 7, 8, 9, 11, 12, 13

ఇతర వివరములు మున్సిపల్ ఆఫీసు పనిచేయు వేళలో రెవెన్యూ సెక్షన్ నుండి తెలుసుకొనవచ్చును.

సం/- **కమిషనరు**
రామచంద్రపురం పురపాలక సంఘం